

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్పీ

ఆసిఫాబాద్, ఆగస్టు 8: విద్యార్థులు ర్యాగింగ్‌చేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్పీ డీవీ శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ర్యాగంగ్ అత్యంత అమానుష చర్య అని అన్నారు. ర్యాగింగ్ చేయడం నేరమని, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ అనే తేడా లేకుండా స్నేహపూర్వకంగా కలిసిమెలిసి విద్యనభ్యసించాలని అన్నారు. ర్యాగంగ్ లాంటి కేసుల్లో ఇరుక్కుని భవిష్యత్‌ను నాశనం చేసుకోద్దని కోరారు.

సంపూర్ణత అభియాన్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

● నీతి ఆయోగ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుబ్రమణ్యం



వీసీలో పాల్గొన్న అదనపు కలెక్టర్

ఆసిఫాబాద్, ఆగస్టు 8: నీతి ఆయోగ్‌లోని సంపూర్ణత అభియాన్ కార్యక్రమం పరిధిలోగల అభివృద్ధి అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నీతి అయోగ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుబ్రమణ్యం అన్నారు. గురువారం న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంపూర్ణత అభియాన్‌లోని వివిధ అంశాల పురోగతిపై ఎంపిక చేసిన జిల్లాల అదనపుకలెక్టర్‌లు, విద్యవైద్య, వ్యవసాయ, సంక్షేమశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నీతిఆయోగ్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి మాట్లాడుతూ నీతిఆయోగ్ పరిధిలోని సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో అమలుచేస్తున్న వివిధఅంశాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో గల ఎన్ఐసీలోని వీడియోకాన్ఫరెన్స్ హాల్‌నుంచి అదనపుకలెక్టర్ దీపక్‌తివారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తుకారాం భట్, జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, డీఈవో అశోక్, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణతో హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సంపూర్ణ అభియాన్‌లోని అంశాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్యం, పౌష్టిక ఆహారం పంపిణీ, శారీరక, మానసిక ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి సాధారణ స్థితికి తీసుకు వచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులైన డయాబెటిస్, బీపీ తదితర వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, వ్యవసాయ రంగం అభివృద్ధికి, మహిళాసంఘాల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో సంబంధితశాఖల అధికారులు, సంపూర్ణత అభియాన్ జిల్లా సమన్వయకర్త మణివేలు తదితరులు పాల్గొన్నారు.

రోప్‌వేల నిర్మాణానికి ప్రతిపాదనలు: ఎమ్మెల్యే



చెక్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

కాగజ్‌నగర్, ఆగస్టు 8: నియోజకవర్గంలోని పర్యాటక ప్రాంతాలైన సిద్ధేశ్వరుని గుట్ట, పాలరాపు గుట్ట, కంకాలమ్మ గుట్ట, పర్వతప్రాంతాలైన మొర్లిగూడ తదితర గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పర్వత పరియోజన కింద రోప్‌వేల నిర్మాణంకోసం ప్రతిపాదనలు పంపించినట్టు ఎమ్మెల్యే హరీష్ బాబు తెలిపారు. గురువారం ఆయన నివాసంలో మాట్లాడుతూ ప్రాణహిత ప్రాజెక్టును తిరిగి చేపడుతామని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క పేర్కొనటం సంతోషకరంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టు కోసం తాము అన్ని విధాల సహకరిస్తామన్నారు. అంతకుముందు సీఎం సీఎం సహాయనిధి కింద విడుదలైన చెక్‌లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దోనిశ్రీశైలం, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, పట్టణ అధ్యక్షుడు సిందం శ్రీనివాస్, సొల్లులక్ష్మి, కొలిపాక కిరణ్,కృష్ణకుమారి, మల్లిక్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకే 'ఇన్‌స్పైర్'

● జిల్లా సైన్స్ అధికారి మధూకర్



మాట్లాడుతున్న జిల్లా సైన్స్ అధికారి మధూకర్

కాగజ్ న గర్, ఆగస్టు 8: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందు కోసమే 'ఇన్‌స్పైర్' కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు జిల్లా సైన్స్ అధికారి మధూకర్ తెలిపారు. గురువారం స్థానిక రిసోర్స్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి పాఠశాలకు ఐడియా బాక్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులను తమ చుట్టూ ఉన్న సమస్యలను గుర్తించేట్టు చేయాలన్నారు. ఇన్‌స్పైర్‌లో ఎన్నికైన ప్రాజెక్టుకు రూ.10వేల బహుమతిని కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. విద్యార్థులకు కొత్తఆలోచనలు వచ్చేందుకు ఈ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లాలోని సైన్స్ టీచర్లు, రిసోర్స్ పర్సన్లు మామిడాల తిరుపతయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

పులి సంచారంపై విస్తృత ప్రచారం

ఆసిఫాబాద్ రూరల్, ఆగస్టు 8: మూడురోజులుగా ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలో పులి సంచరిస్తుండడంతో అటవీశాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం చిర్రకుంట గ్రామంలో సెక్షన్ అధికారులు సాయి, మహేందర్ గ్రామంలో డప్పుచాటింపు చేసి గ్రామస్థులను అప్రమత్తం చేశారు. ఎర్రగుట్ట మీద ఆవుపై దాడిచేసి చంపిందని, ప్రస్తుతం పులి ఆప్రాంతంలో సంచరిస్తుందని, మేకల కాపర్లు అటువైపు వెళ్లకూడదన్నారు. పులి జాడలు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో బీట్‌అధికారి వెంకటేష్ పాల్గొన్నారు.



మండలంలోని కర్జవెల్లి ప్రాథమికోన్నత పాఠశాల

బడులు శుభ్రపడనున్నాయ్!

"స్వీపర్లు, స్కావెంజర్లు లేక ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు ఇకపై తొలగిపోనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బడుల పరిశుభ్రతకు.. సిబ్బందికి చెల్లించడానికి అవసరమైన నిధులు మంజూరు చేయనుంది. దీంతో ఇకపై ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్ర వాతావరణం నెలకొననుంది.

- ఇకపై బడుల్లో స్వీపర్లు
- పాఠశాలల నిర్వహణ పేరిట ప్రత్యేక గ్రాంటు
- విద్యార్థుల సంఖ్యను బట్టి నిధులు
- అమ్మ ఆదర్శ కమిటీలకు బాధ్యతలు

చింతలమానేపల్లి, ఆగస్టు 8: ప్రభుత్వ పాఠశాలల్లో ఇక పారిశుధ్య పనులకు సంబంధించి సమస్యలు తీరనున్నాయి. బడులు పరిశు భ్రంగా ఉండే పరిస్థితులు వచ్చాయి. ఈనెల 2న జరిగిన ఉపాధ్యాయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పాఠశాలల్లో పరిశుభ్రత కోసం విద్యార్థుల సంఖ్యను బట్టి నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పాఠశాల నిర్వహణ గ్రాంట్ పేరిట ప్రభుత్వ, స్థానిక సంస్థల, ఆదర్శ పాఠశాలల్లో పారిశుధ్య పనులను అమ్మఆదర్శ పాఠశాలల కమిటీ(ఏఏపీసీ)ల ద్వారా నిర్వహించేందుకు ఈ నిధులను వెచ్చిస్తారు. పాఠశాలలకు ఏటా సమగ్ర శిక్ష శాఖ ద్వారా వచ్చే నిర్వహణ నిధులకు ఇవి అదనంగా ఉండనున్నా యి. జిల్లాలో 579ప్రాథమిక పాఠశాలలు, 188ప్రాథమికోన్నత పాఠశాలలు, 113జిల్లా పరిషత్ పాఠశాలలున్నాయి. ఇందులో సుమా రుగా 50వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 426అమ్మ ఆదర్శ పాఠశాలలకు గాను 80శాతం పూర్తికాగా మరికొన్ని కావాల్సి ఉన్నది.

నిధుల కేటాయింపు ఇలా..

విద్యార్థుల సంఖ్య	నెలకు పాఠశాలకు ఇచ్చే నిధులు (రూ.లో)
1-30	3,000
31-100	6,000
101-250	8,000
251-500	12,000
501-750	15,000
750కంటే ఎక్కువ	20,000

● సవాలుగా పారిశుధ్యం నిర్వహణ..

పాఠశాలల పరిశుభ్రత నిర్వహణ ఉపాధ్యాయులకు సవాలుగా మారుతోంది. ఇది ఓ సమస్యగా మా రింది. గతం లో పాఠ శాలల్లో పారిశుధ్య కార్మి కులు ఉండేవారు. వారిని తొలగిస్తూ ఆ బాధ్యతలను స్థానిక గ్రామ పంచయతీలు, పురపాలక సంఘాలకు అప్పజెప్పారు. ఆ పనుల నిర్వహణను ఆశా ఖలు పట్టించుకోలేదు. దీంతో పారిశుధ్య నిర్వహణ ఆయా పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపా.ధ్యాయులకు తలనొప్పిగా మా రింది. విధి లేని పరిస్థితుల్లో కొందరు సొంత డబ్బులు ఖర్చు చేసి పారిశుధ్య పనులను ఆయా గ్రామాల్లో ఉండే కార్మికులతో చేయించుకున్నారు. కొన్ని గ్రామపంచాయతీల్లో ఒక్క పారిశుధ్య కార్మికుడికి రూ.2,000 ఇచ్చి పనులు చేయించారు. ఈ రెండు వేలు తమకు ఏమీ సరిపోవడం లేదని వారు అయిష్టంగానే పనులు చేశారు.

● అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారానే..

ఈ విద్యాసంవత్సరానికి ముందుగానే ప్రభుత్వం అమ్మఆదర్శ పాఠశాల కమిటీ(ఏఏపీసీ)లను ఏర్పాటు చేసి వాటి ద్వారానే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. పారిశుధ్య నిర్వహణ పనులు కూడా ఆ కమిటీకే అప్పజెప్పేందుకు నిర్ణయించింది. అందుకు సంబంధించి నిధులను ఆ కమిటీలకు కేటాయించింది. ఈ నిధులు నేరుగా ఏఏపీసీల ఖాతాలకు అందుతాయి. విద్యార్థుల సంఖ్యను పరిగణలోకి తీసుకొని వెచ్చిస్తారు. విద్యాసంవత్సరంలో పదినెలల పాటు ఇస్తారు.

విద్యార్థుల సంఖ్యను బట్టి నిధులు..

- అశోక్, డీఈవో

ప్రభుత్వ నిర్ణయం మేరకు జిల్లాలోని వివిధపాఠశాలలకు విద్యార్థుల సంఖ్యను బట్టి నిధులు మంజూరు చేస్తారు. ఇప్పటికే దీనిపై ఉత్త ర్వులు వెలువడ్డాయి. పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించాలి

● కలెక్టర్ వెంకటేష్ దోత్రే



పరేడ్ గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, ఆగస్టు 8: ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. గురువారం స్వాతంత్ర దినోత్సవం నిర్వహించనున్న పోలీసు పరేడ్‌గ్రౌండ్‌ను పరిశీలించిన అనంతరం కలెక్టరేట్‌లో ఎస్పీ డీవీ శ్రీనివాస్, అదనపుకలెక్టర్‌లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆర్డీవో లోకేశ్వర్, డీఎస్పీతో కలిసి జిల్లా అధికారులతో వేడుకల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా ప్రశంసాపత్రాలు, శకటాల ప్రదర్శన, ఆయాశాఖలకు సంబంధించిన స్టాళ్లఏర్పాటు, ప్రసంగ ప్రతి, దేశభక్తి గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహణకు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో ఆహ్వానం, ప్రశంసాపత్రాల పంపిణీ, ఎస్పీ ఆధ్వర్యంలో మినిట్ టు మినిట్ కార్యక్రమ నిర్వహణ, ఉదయం 10గంటలకు పతాకా విష్కరణ తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేసే దిశగా కృషిచేయాలని తెలిపారు.

పల్లెలను పరిశుభ్రం పర్చడంలో భాగస్వాములు కావాలి..

ఆసిఫాబాద్ రూరల్: పల్లెలను పరిశుభ్రపర్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రె అన్నారు. గురువారం మండలంలోని బూర్గుడలో స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అంతకు ముందు విద్యార్థులు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అంద జేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటిపరిసరాల్లో నీరు నిలువ కుండా చేసుకోవాలన్నారు. గ్రామంలో ప్రతిఇంటికి సర్వేచేసి జ్వరపీడితులను గుర్తించి వారికి వైద్యం అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో వీధికుక్కల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పశువైద్యాధికారులను ఆదేశించారు. రహదారులకు ఇరువైపులా చెత్తచెదారం లేకుండా గ్రామపంచాయతీ కార్మికులతో శుభ్రం చేయించాలన్నారు. ఈ సందర్భంగా స్వయంసహాయక సంఘాల మహిళలతో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పర్చడానికి మహిళాశక్తి పథకాన్ని ప్రారంభించిందని, ఈ పథకాన్ని అర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాడి పశువులు, పెరటి కోళ్లు, కుట్టు మిషన్, కిరాణ ఇలా మహిళల కోసం అనేకపథకాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ ప్రాజెక్టు అధికారి దత్తారాం, డివిజనల్ అధికారి ఉమర్ హుస్సేన్, ఎంపీడీవో శ్రీనివాస్, కార్యదర్శి శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.



మొక్కకు నీరుపోస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు యువత ముందుకు రావాలి: ఎస్సై

తిర్యాణి, ఆగస్టు 8: గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకై యువత ముందుకు రావాలని ఎస్సై రమేష్ అన్నారు. గురువారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశాభివృద్ధి యువతపై ఆధారపడి ఉందన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు టీకానంద్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో స్వాతంత్ర్య వేడుకలకు జిల్లా అంగన్‌వాడీ టీచర్



అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 8: ఆసిఫాబాద్ మండలం గుండి అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్‌గా పనిచేస్తున్న విజయలక్ష్మికి ఈనెల 15న న్యూఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవానికి ప్రత్యేక ఆహ్వానితురాలిగా హాజరుకావాలని పిలుపు వచ్చింది. జిల్లా నుంచి ఆమె పూర్వప్రాథమిక విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల మేరకు పౌష్టికాహారం అందిండంతోపాటు నిర్ణీతసమయాల్లో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ, తొమ్మిది కృత్యాలతో విద్యాబోధన, గ్రామంలో ఇంటివద్ద ప్రసవాలు జరగకుండా అవగాహన కల్పించడం, బాల్యవివాహాలపై అవగాహన తదితర అంశాలను పరిగణలోకి తీసుకోవడంతో ఆమెకు ఈగుర్తింపు లభించింది. ఈసందర్భంగా ఆమెను ఎమ్మెల్యే కోవలక్ష్మితోపాటు గుండిమాజీ ఎంపీటీసీ జాబరి రవిందర్, తోటి అంగన్‌వాడీ టీచర్లు వనిత,సువర్ణ అభినందించారు.

మహిళాశక్తి రుణాలు పొంది అభివృద్ధి చెందాలి



మొక్కనాటుతున్న అదనపుకలెక్టర్ దీపక్ తివారి

సిర్పూర్(టి), ఆగస్టు 8: మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా శ్రీనిధి రుణాలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అదనపుకలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో పచ్చదనం-స్వచ్ఛదనంలో భాగంగా మొక్కలునాటారు. అనంతరం మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళాశక్తి పథకంలో భాగంగా 23రకాల వ్యాపారాలను ప్రవేశపెట్టామన్నారు. ప్రతి గ్రూపునకు రూ.25లక్షలరుణాలు ఇచ్చిన మహిళాశక్తికింద పథకాలు మంజూరు చేస్తామన్నారు. డెయిరీఫాం, కిరాణ, క్యాంటీన్, కుట్టుశిక్షణ తదితరవ్యాపారాలు ఉన్నాయన్నారు. గ్రూపుసభ్యులు రుణాలుపొంది లబ్ధిపొందాలన్నారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన గ్రూపులకు పాసుబుక్కులు అందజేశారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ సత్యనారాయణ, ఏపీడీ దత్తారావు, ఎంపీడీవో సత్యనారాయణ, ఏపీపీడీ రామకృష్ణ, ఏపీఎందుర్గయ్య, మహిళాసంఘాలసభ్యులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు..

సిర్పూర్(టి) గ్రామపంచాయతీలో సీఎఫ్‌సీ నిధుల కింద రూ.1.85లక్షలను రోడ్డు నిర్మాణానికి ఖర్చుచేయకుండా కాజేశారని అదనపుకలెక్టర్ దీపక్‌తివారికి బీజేపీనాయకులు సాయిప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు అస్లంబీన్ అబ్దుల్లా ఫిర్యాదుచేశారు. దీంతో ఆయన స్పందించి దీనిపై విచారణ జరిపిస్తామన్నారు. అనంతరం లోనవెల్లి, పీహెచ్‌సీ మహిళాశక్తి యూనిట్లను పరిశీలించారు.



'రూ.27వేల కోట్ల బకాయిలు చెల్లించాలి'

శ్రీరాంపూర్, ఆగస్టు 8: సింగరేణిసంస్థకు రావాల్సిన27వేల కోట్లరూపాయల బకాయిలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి సీతారామయ్య అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో ఆర్కే5గని ఆవరణలో గురువారం నిర్వహించిన గేట్‌మీటింగ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్‌ప్రభుత్వం సైతం వ్యవహరిస్తోందన్నారు. ఆ డబ్బును కార్మికుల సంక్షేమం కోసం వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో ఏరియా బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా, ఏరియా కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, పిట్‌కార్యదర్శులు గునిగంటి నర్సింగారావు, రాంచందర్, కాంట్రాక్ట్‌వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, నాయకులు సురేష్, యాదగిరి, సత్యనారాయణరెడ్డి, సహాయకార్యదర్శి సత్తిరెడ్డి, జీపీ రావు, దేవేందర్ పాల్గొన్నారు.

'ఎస్‌బీఐ శాలరీ అకౌంట్‌ను తీసుకోండి'

శ్రీరాంపూర్, ఆగస్టు 8: ప్రతి కార్మికుడు ఎస్‌బీఐ శాలరీ అకౌంట్‌ను తీసుకోవాలని ఆర్కే6 గని మేనేజర్ తిరుపతి, సంక్షేమాధికారి సునీల్‌కుమార్, శ్రీరాంపూర్ ఎస్‌బీఐ మేనేజర్ అన్వర్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రవణ్‌కుమార్ అన్నారు. గని కార్మికులకు ఎస్‌బిఐ శాలరీ అకౌంట్ తీసుకుంటే కలిగే లాభాల గురించి గురువారం గని ఆవరణలో వివరించారు. వేతన ఖాతా తీసుకుంటే ఒక కోటి 30లక్షల ప్రమాదబీమా పొందవచ్చని తెలిపారు. నలుగురు కుటుంబసభ్యులకు సైతంబీమా ఉంటుందన్నారు. ఈఅవకాశాన్నికార్మికులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో రక్షణాధికారి కె శ్రీనివాస్, వెంటిలేషన్ అధికారి ఆర్‌రాంనర్సయ్య, ఏఐటీయూసీ ఉపప్రధానకార్యదర్శి ముష్కె సమ్మయ్య, పిట్ కార్యదర్శిసంఘం సదానందం, ఐఎన్‌టీయూసీ ఏరియాకార్యదర్శి వెంగళ కుమారస్వామి పాల్గొన్నారు.

మైనింగ్ స్టాఫ్ సెక్రటరీగా నాగేశ్వర్‌రావునాయక్

మందమర్రిటౌన్, ఆగస్టు 8: ఏరియాలోని కేకే5గని మైనింగ్‌స్టాఫ్‌పిట్ కార్యదర్శిగా సీనియర్ మైనింగ్‌సర్దార్ బానోత్‌నాగేశ్వర్‌రావు నాయక్ నియమితులయ్యారు. గురువారం ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మైనింగ్‌స్టాఫ్‌సమస్యలపరిష్కారం కోసం కృషిచేస్తానని తెలిపారు.

పదోన్నతిపై వెళుతున్న అధికారులకు ఘన సన్మానం

శ్రీరాంపూర్, ఆగస్టు 8: శ్రీరాంపూర్‌లోని ఆర్కే7 గని మేనేజర్‌గా పనిచేసి ఆర్కే5,6 గ్రూప్ ఏజెంట్‌గా పదోన్నతిపై వెళ్తున్న ఎస్ శ్రీధర్‌ను ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు ఆధ్వర్యంలో నాయకులు గురువారం గనిఆవరణలో సన్మానించారు. ఆయన మేనేజర్‌గా చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గరిగెస్వామి, తిరుపతి రాజు, ల్యాగలశ్రీనివాస్,భూపతిఅశోక్,పిట్ కార్యదర్శి శ్రీకాంత్, ప్రేమ్‌కుమార్, ప్రణయ్, సత్యనారాయణ, వంశీ, కార్మికులు పాల్గొన్నారు.

ఎస్ఆర్పీ3 గని మేనేజర్‌కు..

ఎస్ఆర్పీ3 గనిమేనేజర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై ఆర్జీ-2 ఏరియా రక్షణాధికారిగా వెళ్తున్న సంతోష్‌కుమార్‌ను ఇన్‌చార్జిజనరల్ మేనేజర్ టి శ్రీనివాస్ సన్మానించారు. సంతోష్ కుమార్ తనఅనుభవాన్ని ఉపయోగించి ఆర్జీ-2 ఏరియాలో రక్షణకు పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలోఇన్‌చార్జి ఎస్‌వోటు జీఎం గోపాల్‌సింగ్, డీజీఎం(పర్సనల్) పిఅరవిందరావు, ఏరియాఅధికారుల సంఘం అధ్యక్షుడు కెవెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్కే-7 ఏజెంట్ రాముడు, ఇతరఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌వోటు జీఎంకు..

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియా ఖైరిగూడ ఓపెన్ కాస్టు నుంచి శ్రీరాంపూర్ ఏరియాకు బదిలీ అవుతున్న ఎస్‌వోటు జీఎం సత్యనారాయణను గురువారం ఏఐటీయూసీ సింగరేణి కాలరీ వర్కర్స్‌యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఖైరిగూడ పిట్‌కార్యదర్శి మారం శ్రీనివాస్ ఎస్‌వోటు జీఎం సత్యనారాయణ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శులు శేషశినారావు, జూపాకరాజేష్, కిరణ్‌బాబు, షిఫ్ట్ ఇన్‌చార్జీ రాయిని రాజయ్య, కమిటీ సభ్యులు ఆవుల మల్లేష్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లుతున్న జీఎంకు..

బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌గా పని చేసిన జీఎం(మార్కెటింగ్) కార్పోరేట్‌కు బదిలీపై వెళ్లుతున్న జీఎం డి రవిప్రసాద్‌ను గురువారం అధికారులు ఘనంగా సన్మానించారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయా శాఖల అధికారులు శాలువాలతో జీఎంను సన్మానించి పూలమొక్కను బహూకరించారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం మచ్చగిరి నరేందర్, ఖైరిగూడ పీఓ ఎన్ సత్యనారాయణ, పీఓ ఎన్ ఉమాకాంత్, అధికారులు పాల్గొన్నారు.

'మైనింగ్ స్టాఫ్ హక్కులే ధ్యేయం'

మందమర్రిటౌన్, ఆగస్టు 8: సింగరేణిలో మైనింగ్‌స్టాఫ్ సిబ్బంది సమస్యల పరిష్కారం, హక్కులే ధ్యేయంగా పనిచేస్తామని మైనింగ్‌స్టాఫ్ ఇన్‌చార్జీ వంగరి రాజేశ్వర్ రావు, గోపతి సత్యనారాయణ, దేవసాని సాంబయ్య తెలిపారు. గురువారం ఏరియా లోని కేకే5గనిలో మైనింగ్‌స్టాఫ్ సిబ్బందిని కలిశారు. వారు మాట్లాడుతూ ఉత్పత్తి సాధనలో మైనింగ్‌స్టాఫ్ కృషి ఎంతో ఉందన్నారు. ఇటీవల చిన్నచిన్న కారణాలకు మైనింగ్‌స్టాఫ్‌ను బాధ్యులను చేస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. మైనింగ్ స్టాఫ్ సిబ్బందికి సమస్యలుంటే తమకు తెలియజేయాలన్నారు.

డైరెక్టర్‌ను కలిసిన హెచ్‌ఎంఎస్ నాయకులు

జైపూర్, ఆగస్టు 8: కొత్తగూడెంలో డైరెక్టర్‌లు సత్యనారాయణరావు, ఎన్‌వీకే శ్రీనివాస్‌కు గురువారం ఎస్టీపీపీ హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్‌అహ్మద్‌ఆధ్వర్యంలో నాయకులు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. కాంట్రాక్టు కార్మికులకు రావాల్సిన పెండింగ్‌బిల్లులు,సెక్యూరిటీ సిబ్బందికి రావాల్సిన డ్రెస్సులు, బూట్లు అందించాలని కోరారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని విన్నవించారు. కార్యక్రమంలో విక్రమ్‌కుమార్, ప్రదీప్‌రెడ్డి, సాయికృష్ణారెడ్డి, చిప్పకుర్తి సంపత్, నవీన్ పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం గడువు పెంపు

శ్రీరాంపూర్, ఆగస్టు 8: రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈనెల12వరకు పొడి గించినట్లు సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరాం ఒకప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన యువత సివిల్స్ పరీక్షల్లోని ప్రిలిమ్స్ విభాగంలో ఉత్తీర్ణత సాధిస్తే సింగ రేణి పక్షాన లక్షరూపాయల ఆర్థికసహాయం చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఈపథకం కోసం ఈనెల6వరకు దరఖాస్తుల గడువు ఉండగా, అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యర్థలను పరిగణలోకి తీసుకొని దానిని 12వరకు పొడిగించినట్లు వివరించారు. అర్హులైన అభ్యర్థులు సింగరేణి వెబ్‌సైట్‌ను సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

గంజాయి సాగు చేసిన వ్యక్తికి పదేళ్ల జైలు శిక్ష

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 8: గంజాయి సాగు చేస్తున్న కేసులో నిందితుడికి పది సంవత్సరాల జైలుశిక్ష, రెండు లక్షరూపాయల జరిమానా విధిస్తూ ఆసిఫాబాద్ జిల్లా సెషన్‌కోర్టు ప్రధానన్యాయమూర్తి ఎంవీ రమేష్ గురువారం తీర్పు ఇచ్చారు. జైనూరు సీఐ అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ జిల్లా జైనూరుమండలం చింతకర్ర గ్రామంలోని కిషన్‌నాయక్ తండాకు చెందిన జాదవ్‌తిరుపతి తన వ్యవసాయక్షేత్రంలో గంజాయిని సాగుచేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు 2021అక్టోబరు 2న జైనూరు ఎస్సై సీహెచ్ తిరుపతి తనిఖీ చేశారు. ఈతనిఖీల్లో 200గంజాయి చెట్లు లభ్యమయ్యాయి. అతనిపై ఎన్డీపీఎస్ చట్టంప్రకారం కేసు బుక్‌చేసి కోర్టులో హాజరుపర్చగా పీపీ జగన్మోహన్‌రావు సాక్షులను విచారించారు. నేరం చేసినట్లు రుజువుకావడంతో నిందితుడికి 10 సంవత్సరాల జైలుశిక్ష, రూ.2లక్షల జరిమానా విధిస్తూ జిల్లాజడ్జి తీర్పు ఇచ్చారు. కేసులో నిందితులకు శిక్షపడేలా కృషిచేసిన ప్రస్తుత ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య, జైనూరు సీఐ అంజయ్య, ఎస్సై సందీప్, కోర్టు డివిజన్ లైజనింగ్ ఆఫీసర్ రాంసింగ్, కోర్టు సిబ్బందిని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అభినందించారు.

రక్తదానం చేసి.. మహిళను కాపాడి

ఆసిఫాబాద్ రూరల్, ఆగస్టు 8: జిల్లాకేంద్రంలోని ప్రభుత్వఆసుపత్రిలో రక్తహీనతతో బాధపడుతున్న మహిళకు జర్నలిస్టు రాజ్‌కుమార్ రక్తదానం చేసి కాపాడారు. వివరాల్లోకి వెళ్తే.. ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామానికి చెందిన మహిళ వైద్యపరీక్షల నిమిత్తం జిల్లా ఆసుపత్రికి రాగా ఆమె రక్తహీనత ఉందని వైద్యులు తెలిపారు. వెంటనే రక్తం ఎక్కించాల్సి ఉంటుందని సూచించారు. విషయంతెలుసుకున్న జర్నలిస్టు రాజ్‌కుమార్ తనతోపాటు మరొకరిని తీసుకువచ్చి మహిళకురక్తంఇచ్చారు.దీంతోఆయననుపలువురు అభినందించారు.

'13న విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలి'

ఆసిఫాబాద్, ఆగస్టు 8: ఎస్సీ వర్గీకరణ న్యాయమైందని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఈనెల13న హైదరాబాద్‌లో విజయోత్సవర్యాలీ నిర్వహిస్తామని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆయనవెంట నాయకులు నారాయణ, పోశం, మహేష్ పాల్గొన్నారు.

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి కొనసాగుతున్న ఎత్తిపోతలు

పెద్దపల్లి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మిడ్ మానేరులోకి ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి 8,816 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. నంది, గాయత్రి పంప్‌హౌస్‌ల నుంచి మిడ్ మానేరులోకి రెండు మోటార్ల ద్వారా 6,300 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నారు. ఎన్టీపీసీకి, తాగునీటి అవసరాల కోసం 121 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 13.935 టీఎంసీల నీళ్లు మాత్రమే ఉన్నాయి.


ఓరియంట్ సిమెంట్ కంపెనీకి అవార్డు



అవార్డు అందుకుంటున్న కంపెనీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ సహారే

కాసిపేట, ఆగస్టు 8: గనుల నిర్వహణ దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీకి జాతీయ స్థాయిలో ఫైవ్‌స్టార్ రేటింగ్ అవార్డు దక్కింది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ డిప్యూటి జనరల్ మేనేజర్ ఎల్లయ్య, దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సహారేలు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. 2022-23 సంవత్సరానికి జరిగిన మైన్స్ విభాగంలో అత్యుత్తమ పనితీరు కనబర్చిన ఓరియంట్ సిమెంట్ కంపెనీ గనుల నిర్వహణలో అత్యు త్తమ ప్రదర్శన కనబర్చడంతో ఈ అవార్డు వచ్చింది. తెలంగాణ వ్యాప్తంగా ఐదు గను లు అవార్డు సాధించగా దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ మొదటి స్థానంలో ఉం దని అధికారులు తెలిపారు. గనులు తవ్వి ఖనిజాన్ని వెలికి తీయడంలో పర్యావరణాన్నికాపాడుకుంటూ నిబంధనలకు అనుగుణంగా గనుల తవ్వకాలు చేపట్టడంతో అవార్డు దక్కిందని తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల
ALL TIME CLASSIC MOVIE



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
7.30,11.00,6.00,9.30
శాంతి 70 - నారాయణగూడ 7.30,11.00,2.15,6.00,9.30
దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 7.30am
సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00,6.00,9.15
సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
తారకరామ 70 - కాచిగూడ 8.00,11.15,2.30,6.00,9.30
GLOBAL CINEMAS RELEASE

నేడే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30am
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

నేడే బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.40pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.20pm
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 4.45pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.35pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.35pm
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 6.10pm
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45,4.25
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.00,11.00
మూవీమ్యాక్స్ - మౌలాలి 4.00pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.10pm
PARAMJYOTHI FILMS 9848028739

నేడే బ్రహ్మాండమైన విడుదల



నేడే బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.15pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40am
గలేరియా - పంజాగుట్ట 11.05am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30am
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.30pm
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 4.20pm
లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 2.40pm
RAJENDRA FILMS 9848162553

నేడే బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

నేడే బ్రహ్మాండమైన విడుదల



ONE MEDIA THRO GANESH BHARI 9296509333

నేడే బ్రహ్మాండమైన విడుదల



ఆరాధన 70ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,6.00
SHIVA SAI FILMS THRO NTR CINEMAS 9030161717

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (ఆదివారం నుండి)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
RUSHIKESHWAR FILM DISTRIBUTORS 9849076540

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

నేడే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలి

- ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు

ఏసీసీ, ఆగస్టు 8: మంచిర్యాల జిల్లా కేంద్రానికి సమీపంలో వేంపల్లిలో 250 ఎకరాల్లో ఏర్పా టు చేస్తున్న ఇండస్ట్రియల్ హబ్, ఐటీ పార్కులో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి పెట్టుబడిదారులు ముందుకు రావాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రం లోని ప్రైవే టు హోటల్‌లో గురువారం పారిశ్రామిక వేత్తలు,వ్యాపారులు, పెట్టుబడి దారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ కుమార్ దీపక్,పరిశ్రమల శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ ఇండస్ట్రియల్ పార్కుకు ఇప్పటికే భూసేకరణ పూర్తయిందని చెప్పారు. వ్యాపారులు పరిశ్రమల కోసం ముందుకు వస్తే జాప్యం లేకుండా భూకేటాయింపు జరుగుతుందన్నారు. నీరు, విద్యుత్,రహదారి ఇతర సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కోటి రూపాయల నుంచి వంద కోట్ల వరకు విలువైన పరిశ్రమలను నెలకొల్పే వారికి అన్ని రకాలుగా ప్రోత్సహం అందిస్తామని హామీ ఇచ్చారు. మంచిర్యాలలో ఖనిజాలు, బొగ్గు, పుష్కలం గా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రైల్వే రవాణా, రోడ్డు రవాణా ఉందన్నారు. త్వరలోనే మంచిర్యాల సమీపంలో మిని ఎయిర్‌పోర్టును కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఇండస్ట్రియల్ హబ్ ద్వారా పరిశ్రమలను ఏర్పాటు చేసి అభివృద్ధిలో జిల్లాను ముందుంచు తామన్నారు. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన అన్ని వనరులు పుష్కలంగా ఉన్నాయని తెలి పారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఇండ స్ట్రీస్ మల్‌సూర్, టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు

పర్యావరణ హిత పరికరాలను రూపొందించాలి



ట్యూబ్‌లైట్లు తయారు చేసిన విద్యార్థులతో డీఈవో యాదయ్య

ఏసీసీ, ఆగస్టు 8: విద్యార్థులు పర్యావరణ హిత పరికరాలను రూపొందించి సుస్థిర అభివృద్ధి కోసం కృషి చేయాలని డీఈవో యాదయ్య అన్నారు. పట ్టణంలోని జిల్లా సైన్స్ కేంద్రంలో గురువారం విద్యార్థులకు ఎల్‌ఈడీ టూ ్యబ్‌లైట్‌ల వర్కుషాపు నిర్వహించారు. ఈ సందర్భంగా 8,9, 10 తరగతులకు చెందిన 150 మంది విద్యార్థులు వర్కుషాపులో పాల్గొని స్వ యంగా ట్యూబ్ లైట్లను తయారు చేశారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. డీఈవో యాదయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో ఏకో క్లబ్‌లను ఏర్పాటు చేసు కుని సేవ్ వాటర్, ఎనర్జీ, సాయిల్ వంటి నినాదాలతో కార్యక్రమాలను నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో గ్రీన్ కోర్ కో ఆర్డినేటర్ విద్యాసాగర్, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, ఎంఈ వోలు జాడి పోచయ్య,మహేశ్వర్‌రెడ్డి, సెక్టోరల్ అధికారులు చౌదరి, సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కడెం కాలువకు గండి



చేన్లలోకి చేరిన నీరు

హాజీపూర్, ఆగస్టు 8: మండలంలోని రాపెల్లి గ్రామం నుంచి వెళ్తున్న కడెం కాలువకు గురువారం గండి పడింది. దీంతో నీరంతా చేన్లలోకి చేరింది. దీంతో పత్తి పంటకు నష్టం వాటిల్లింది. మొలకదశలోనే పంట ఉండడంతో పత్తి మొక్కలు నీటిలో కొట్టుకుపోయాయి. కాలువ నిర్వహణ సరిగ్గా లేకపో వడం, ఎక్కువ మొత్తంలో నీటిని వదలడంతో గండి పడి నీరంతా చేన్లలోకి చేరిందని రైతులు చెబుతున్నారు. అధికారులు కాలువకు మరమ్మత్తులు చేయాలని రైతులు కోరుతున్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

జన్నారం, ఆగస్టు 8 : కలమడుగు గ్రామంలో స్పెసల్ ఆఫీసర్ బుచ్చన్న ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహనకల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ పోచయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ మాధవి, వీవోఏలు ప్రభా కర్, అంజద్, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

● సంక్షిప్తం..

పరిసరాల పరిశుభ్రతపై వివరించాలి

కాసిపేట, ఆగస్టు 8: విద్యార్థులు పరిసరాల పరిశు భ్రత, స్వచ్ఛదనం పచ్చదనంపై తల్లిదండ్రులకు వివ రించాలని మండల ప్రత్యే కాధికారి గంగారాం అన్నారు. కొండాపూర్, కోనూరు, లంబాడితండా(డీ), ధర్మారా వుపేట, తాటిగూడ గ్రామాల్లో గురువారం పర్యటించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, గ్రామపంచాయతీ కార్యదర్శులు రజిత, దీప్తి, రాము, అన్నపూర్ణ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ఎంహెచ్‌ఆర్‌డీ స్కాలర్‌షిప్‌కు విద్యార్థిని ఎంపిక

కాసిపేట, ఆగస్టు 8: మినిస్ట్రీ ఆఫ్ హ్యూమన్ రీసోర్స్ డెవలప్‌మెంట్ స్కాలర్ షిప్‌కు కాసిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అజ్మీర వైష్ణవి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శంకర్ గురువారం తెలి పారు. ఏడాదికి రూ. 10 వేల చొప్పున ఐదేళ్ల పాటు వస్తుందని తెలిపారు.

దోమల నివారణ మందు పిచికారి

వేమనపల్లి, ఆగస్టు 8: నీల్వాయి, మామడ గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి శ్రీని వాస్ పర్యటించి దోమల నివారణ మందు పిచికారి చేయించారు. గ్రామా ల్లో చేపట్టిన వైద్య శిబిరాలను పరిశీలించారు. వైద్య సిబ్బంది పలువురికి పరీక్షలు చేసి మందులను అందజేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి రాజారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ చారి, ఎంఎల్‌హెచ్‌పీ తేజస్విని, ఆశాలు రాజేశ్వరి, ఉదయ, పంచాయతీ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

వేమనపల్లి, ఆగస్టు 8: మండలంలోని నీల్వాయి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో గురు వారం విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను విద్యుత్ ఎస్‌ఈ శ్రావణ్‌కుమార్, డీఈ రాజన్న నిర్వహించారు. ఈ వేదికలో ఒక్క దరఖాస్తు కూడా రాలేదు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

దండేపల్లి, ఆగస్టు 8: ప్రజలు తమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మామిడిపల్లి గ్రామ ప్రత్యేక అధికారి, ఐకేపీ ఏపీఎం బ్రహ్మయ్య సూచించారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం మామిడిపల్లి పంచాయతీ పరిధిలోని కంచరబాయి గిరిజన గ్రామంలో తాళ్లపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులు అందజేశారు.

11న మెగా హెల్త్ క్యాంప్

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 8: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గల రక్తనిధి కేంద్రంలో ఈ నెల 11వ తేదీన మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించనున్నామని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ కె భాస్కర్‌రెడ్డి తెలిపారు. రక్తనిధి కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

లక్షెట్టిపేటరూరల్, ఆగస్టు 8 : రాష్ట్రంలో గిరిజనుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. గురు వారం లక్షెట్టిపేట పట్టణంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో కార్యనిర్వహణ కమిటీ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, గౌరవాధ్యక్షుడు మడావి శంకర్, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి, జంగు, బాపు, జంగు, శ్రీనివాస్, శంకరయ్య, రాజయ్య పాల్గొన్నారు.

ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 8 : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఓపెన్ డిగ్రీ పూర్తి చేయాలనుకున్న అభ్యర్థులు అన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వంగ చక్రపాణి, అంబేడ్కర్ స్టడీ సర్కిల్ కోఆర్డినేటర్ నరేం దర్‌రెడ్డిలు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్, ఓపెన్ ఇంటర్, ఐటీఐ, ఏదైనా డిప్లొమా కోర్సు పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసేందుకు అర్హులని తెలిపారు. వివరాలకు :7382929719, 7780708354 నంబర్ల లో సంప్రదించాలని కోరారు.

ఓపెన్ స్కూల్‌లో..

దండేపల్లి, ఆగస్టు 8: ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో 2024-25 విద్య సంవత్సరానికి గానూ ప్రవేశాలు ప్రారంభమయ్యాయని, అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవా లని దండేపల్లి ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ బీసగోని శంకర్‌గౌడ్, సహాయ కో ఆర్డినేటర్ సంగర్స్ రాజేశ్వర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 8309769067 నంబరులో సంప్రదించాలని పేర్కొన్నారు.

విద్యుత్ అధికారుల 'పొలం బాట'

లక్షెట్టిపేటరూరల్, ఆగస్టు 8: మడలంలోని తిమ్మాపూర్‌లో విద్యుత్ అధికా రులు గురువారం పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. లక్షెట్టిపేట ఏడీఈ ప్రభాకర్‌రావు, ఏఈ గణేష్‌లు సిబ్బందితో కలిసి పొలాలకు వెళ్లి వంగిన విద్యుత్ స్తంభాలను గుర్తించారు. మోటార్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

చెన్నూరు: విద్యుత్ శాఖ అధికారులు మండంలోని ఆస్నాద గ్రామంలో పొలంబాట కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ భాస్కర్, జేఎల్‌ఎం వేణుగోపాల్‌లు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు.

దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఏసీసీ, ఆగస్టు 8: జనగామలో న్యాయవాద దంపతులపై దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో గురువారం డీసీపీ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. కార్యక్ర మంలో న్యాయవాదులు గంగయ్య, మల్లారెడ్డి, మురళీకృష్ణ పాల్గొన్నారు.

సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 8: క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తామని సీపీ ఎం శ్రీనివాస్ అన్నారు. కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్మ్‌డ్ సిబ్బందికి సీపీ రెయిన్ కోట్లు అందజేశారు. కార్యక్రమంలో అడీషనల్ డీసీపీ సి రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు దామోదర్, మధు, మల్లేశం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'కల్యాణలక్ష్మి' చెక్కుల పంపిణీ

జన్నారం, ఆగస్టు 8: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం 61 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్ అందజేశారు. తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, ఎంపీడీ వో శశికళ, కాంగ్రె స్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్‌అలీఖాన్, మేకల మాణిక్యం, నాయకులు రాజశేఖర్, మోహన్‌రె డ్డి, ఇసాక్, పసివుల్లా, లక్ష్మీనారాయణ, కరుణాకర్, సతీష్, సుందర్‌కుమార్ పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

భీమారం, ఆగస్టు 8: మండల కేంద్రంలోని పద్మశాలి వార్డులో గురువారం జైపూర్, భీమారం మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారి, ఆయు ష్మాన్ భారత్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి వైద్యపరీక్ష లు నిర్వహించారు. 8 మంది అనా రోగ్యానికి గురి కాగా వారి నుంచి రక్తనమూనాలను సేకరించారు.

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

ఏసీసీ, ఆగస్టు 8 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులక అం డగా నిలుస్తుందని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని ఎమ్మె ల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాటా ్లడుతూ రైతుబంధు, రైతు రుణమాఫీ, రైతు భీమా తది తర పథకాల ద్వారా రైతులను అన్ని విధాలుగా ఆదుకుం టున్నాని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ పయ్యావుల పద్మ, వైస్ ఛైర్మన్ బండారి సుధాకర్, డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ కారిడార్ కోసం స్థలం పరిశీలన

హాజీపూర్, ఆగస్టు 8: ఇండస్ట్రియల్ కారిడార్ కోసం మండలంలోని వేంపల్లి , పోచంపహాడ్ గ్రామాల్లో గురు వారం పరిశ్రమల శాఖ, రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. వేంపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబరు 155 నుంచి 159లలో 200 ఎకరాల ప్రభుత్వ భూమిని, పోచంపహాడ్ శివారులోని సర్వే నంబరు 1లోని90 ఎకరా ల భూమిని పరిశీలించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీనివాసరావుదేశ్‌పాండే, డీటీ హరిత, ఆర్ఐ లు మంగ, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

బెల్లంపల్లి, ఆగస్టు 8: సిద్దిపేటలో ఈ నెల 17,18,19 తేదీల్లో నిర్వహించే పీడీఎస్‌యూ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతుల కరపత్రాలను గురువారం బెల్లంపల్లిలో పీడీఎ స్‌యూ జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్ ఆవిష్కరి స్తారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పట్టించుకోవడం లేదన ్నారు. ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రిని నియ మించ కపోవడం సరైంది కాదన్నారు. విద్యారంగానికి బడ్జె ట్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మనోహర్, స్వా మి, అనిల్, వెంకటేష్, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కరించాలి

బెల్లంపల్లి, ఆగస్టు 8: బెల్లంపల్లి పట్టణంలోని పలు బస్తీల్లోని సింగరేణి కార్మికుల నివాసాలకు విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకు లు గురువారం మందమర్రి జీఎంను కలిసి విన్నవించారు. కార్మికుల నివాసాలకు విద్యుత్ నిలిపివేయడంతో ఇబ్బం దులు పడుతున్నారని తెలిపారు. స్పందించిన జీఎం పలు కాలనీల్లో సింగరేణి, గవర్నమెంట్ రెండు కనెక్షన్‌లు వాడు తున్న వారికి సింగరేణి విద్యుత్ కనెక్షన్ తొలగించి అవస రమైన సింగరేణి కార్మికులకు త్వరలో విద్యుత్ పునరు ద్ధరణ చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మునిమంద రమేష్, దావా రమేష్ బాబు, ముచ్చర్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

కాగజ్‌నగర్/బెజ్జూరు/తిర్యాణి/కెరమెరి/ జైనూర్ /సిర్పూర్(యు), ఆగస్టు8: సమస్యలు పరిష్కరించా లని గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు గ్రామా ల్లో శుక్రవారం ధర్నా చేశారు. ర్యాలీలు చేపట్టారు. గ్రామ పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. ప్రత్యేకగ్రాంటు విడుదల చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు సహాయ కార్యదర్శులుగా నియమించాలని, మల్టీపర్పస్‌విధా నాన్ని రద్దుచేయాలని కోరారు. పలుడిమాండ్లతో కూడిన ప్లకార్డు లను ప్రదర్శించారు. సమస్యల పరిష్కారానికి ఈనెల22,23 తేదీ ల్లో ఇందిరాపార్కు వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు. కాగ జ్‌నగర్‌లో సీఐ టీయూ జిల్లా కార్యదర్శి ముం జం శ్రీనివాస్, నాయకులు రమేష్, విజయ్, మహేష్, సురేష్, రమేష్, మధు, సుధాకర్, సిబ్బంది, బెజ్జూ రులో జరిగిన కార్యక్రమంలో జీపీ వర్కర్లు రంగయ్య, అజీజ్, సుధా కర్, వాగయ్య, శంకర్, భాస్కర్, తిర్యాణిలో జరిగిన కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, శంకర్, రవి, రాములు, గణపతి, కెరమెరిలో కార్మికులు హీరాజీ, రాజు, కృష్ణ, సంతోష్, నరేష్, సురేష్, జైనూర్‌లో జిల్లా మాజీగ్రంథాలయ ఛైర్మన్, సీఐటీయూ జిల్లాకార్యదర్శి రాజేందర్, కారోబార్ల సంఘం గ్రామపంచాయతీల అధ్యక్షుడు సోనేరావ్, కార్మికులు పుష్ప, చిన్ను, నాందేవ్, మోతీరాం, సిర్పూర్(యు)లో కార్మికుల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు చిట్యాల సంజీవ్, గోడాం ధర్మారావు, జనరల్ సెక్రెటరీ తోడ్సం గంగారాం, కార్మికులు విశ్వనాథ్, రాజు, విజయ్ శ్రీను, నాగోరావ్, మారుతి, విఠల్, బానిక్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.



కాగజ్‌నగర్‌లో ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు



తిర్యాణిలో ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

వావుదంలో వైద్య శిబిరం

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 8: ఆసిఫాబాద్ మండలం వావుదాం గ్రామంలో గురువారం వాసన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైద్యాధి కారి వినోద్ వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల న్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రాధ, సిబ్బం ది, ఆశావర్కర్లు, వాసన్‌సభ్యులు తిరుపతి, జయవర్ధన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఆసిఫాబాద్‌రూరల్: వావుదంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వినోద్



పెంచికలపేట: పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ అస్రీన్

కొండపల్లిలో..

పెంచికలపేట: మండలంలోని కొండ పల్లి, లోడ్పల్లి గ్రామాల్లో డాక్టర్ అస్రీన్ ఆధ్వ ర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 103మంది జ్వరపీడితులకు పరీ క్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆరుగురి నుంచి రక్తనమునాలు సేకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆల్బర్ట్, సీహెచ్‌వో అనార్తి, ఎల్‌టీ నాగరాజు, హెచ్‌ఏ ధర్మారావు, ఏఎన్ఎంలు సావిత్రి, ఆశాలు పాల్గొన్నారు.

గిరి సీమలో గుర్రం ఆట సంబరాలు

జైనూర్, ఆగస్టు 8: ఏజెన్సీ ప్రాంతంలో శ్రావణమాసం ప్రారంభం కాగానే ఆదివాసీ చిన్నారులు బొంగుగుర్రం ఆటను ఆనందోత్సాహాలతో ఆడతారు. ఆదివాసి భాషలో ఈ ఆటను సిసన్ గేమ్(మారుగోళ్లు) అని పిలుస్తారు. నాలుగు రోజుల నుంచి గిరిజన గ్రామాల్లో బొంగు గుర్రం ఆట కోలాహలంగా కొనసాగుతోంది. మండలంలోని రాసిమెట్ట, మార్లావాయి, పవర్‌గూడ తదితర గ్రామాల్లో గురువారం చిన్నారులు గుర్రం ఆటను ఆడుకుంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



గుర్రం ఆట ఆడుతున్న ఆదివాసీ విద్యార్థులు

పీడీఎస్ బియ్యం పట్టివేత

దహెగాం, ఆగస్టు 8: మండలంలోని ఐనం గ్రామం నుంచి మహా రాష్ట్రకు అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉంచిన 14క్వింటాళ్ల పీడీ ఎస్ బియ్యంను టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం పట్టుకుని దహె గాం పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు బియ్యం నిల్వ ఉంచిన మహేందర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై వెంకటేష్, పీసీలు మధు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి): మండలంలోని వివిధ గ్రామాల నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న 8 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు. ముందస్తుగా అందిన సమాచారం మేరకు ఆర్ఐ శ్రీని వాస్‌తో కలిసి రైల్వేస్టేషన్ వద్ద తనిఖీచేయగా అబ్దుల్ జాకీర్ ఆటో(ఏపీ1వై 1382)లో నాలుగు క్వింటాళ్లు, జడ్‌పీహెచ్‌ఎస్ స్కూల్ అబ్దుల్ అజం ఆటో(ఏపీ1వై 6970)లో నాలుగు క్వింటాళ్ల బియ్యం పట్టుబడినట్లు తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల కార్యవర్గం

వాంకిడి, ఆగస్టు 8: మండల విద్యావనరులకేంద్రంలో తెలంగాణ సమగ్రశిక్ష ఉద్యో గుల సంఘం కార్యవర్గంను గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా శృతిక, ప్రధాన కార్యదర్శిగా తిరుమల, కోశాధికారిగా రవీందర్, ఉపాధ్యక్షురాలిగా కవిత, అధికార ప్రతి నిధిగా సందీప్, సలహాదారుగాస్వప్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షురాలు విజయలక్ష్మి,నగేష్,రమేష్,వెంకటరమణ,దేవేందర్,మహేష్‌పాల్గొన్నారు.



ఎన్నికైన కార్యవర్గం

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

కౌటాల, ఆగస్టు 8: మండలంలోని కౌటాల కాంప్లెక్స్ పరిధిలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు రూంటురీడ్ ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో డిక్కొడేబుల్ టెక్ట్స్ బుక్స్‌ను పంపిణీచేశారు. ఈ సంద ర్భంగా హెచ్ఎం నారాయణ సింగ్ మాట్లాడుతూ ఈ పుస్తకాలవల్ల అక్షరగుర్తింపు, ధ్వనిగుర్తింపు, రీడింగ్‌హేబిట్స్ పెరిగి స్వతంత్ర పఠన అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీఎస్ హెచ్ఎం గణపతి, సంపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల పరిశుభ్రతలో భాగస్వాములు కావాలి



మొక్కలు నాటుతున్న ఎంపీడీవో ప్రసాద్

చింతలమానేపల్లి, ఆగస్టు 8: గ్రామాలు పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీ డీవో ప్రసాద్ అన్నారు. గురువారం కర్జవెల్లి గ్రామంలో ఓంకార ఆశ్రమం, బాలాజీఅనుకోడ, చింతలమానేపల్లి ప్రధానరహదారికి ఇరువైపులా మొక్కలు నాటారు. అలాగే రవీంద్రనగర్‌లో స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా మొక్కలు నాటారు. బాబాసాగర్ పాఠశాలలో నిర్వ హించిన వ్యాసరచనపోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కర్జవెల్లి అంగన్‌వాడీకేంద్రంలో మంజూ రైన ఇంకుడుగుంతల నిర్మాణం చేపట్టారు. కార్యక్రమంలో ఏపీవో గోవర్ధన్‌సింగ్, ఈసీ అనిల్, టీఏ రమేష్, కార్యదర్శి ఇస్తారి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న స్వచ్ఛదనం- పచ్చదనం

కెరమెరి, ఆగస్టు 8: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో స్వచ్ఛదనం- పచ్చదనం కొనసాగుతోంది. గురువారం కేస్లాగూడ, ఝరి, చౌపన్‌గూడ, సుర్దాపూర్ గ్రామల్లో జడ్పీ డిప్యూటీ సీఈవో లక్ష్మినారాయణ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సంద్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో అంజద్‌పాషా, ఏపీవో మల్లయ్య, కార్యదర్శులు ఉన్నారు.

'ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి'

సిర్పూర్(యు), ఆగస్టు 8: జైనూర్ మండలకేంద్రంలో శుక్రవారం నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ఛైర్మన్ కుద్మెత విశ్వనాథ్, గోండి ధర్మ కోయ పుణ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆత్రం ఆనంద్‌రావ్ కోరారు. మండల కేంద్రంలో వారు వేర్వేరుగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఆదివాసీలు జాతీయపండుగ వలె జరుపుకోవాలన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ మేస్రాం భూపతి, మడావి మాణిక్, చిన్ను, లచ్చు తదితరులు పాల్గొన్నారు.



విజయవంతమైన 50వ రోజు
FAMILY ENTERTAINMENT
శ్రీనివాస 70ఎంఎం - నర్సాపూర్ 11.00,2.00,6.00,9.00
సీతారామ 70 ఎ/సి - ఇల్లందు
శ్రీనివాస 70ఎంఎం - కడ్తల్
బృందావన్ 70 ఎ/సి - ఆర్మూర్
PARAM JYOTHI FILMS 9848028739

విజయవంతమైన 3వ వారం



శాంతి 70ఎంఎం - నారాయణగూడ (రేపటి నుండి)
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,6.00
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 2.00,9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS RELEASE

UNANIMOUS EPIC BLOCKBUSTER
విజయవంతమైన 7వ వారం



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.30,10.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.40,5.20,10.30
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.15,1.10,7.30,10.25
GLOBAL CINEMAS RELEASE

అడిగేవారు లేక..



అద్దె పేరుకుపోయిన కళాశాల భవనం

మున్సిపాలిటీ అనగానే కొందరికి అదో కల్పతరువుగా మారిపోయింది. అధికారుల నిర్లక్ష్యం, సిబ్బంది ఉదాసీనతతో సుమారు రూ. 2కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయి. ఏళ్ల తరబడి తిష్టవేసి అద్దె చెల్లించకపోగా నోటీసులు జారీ చేసిన స్పందన కరువైంది.

- పేరుకుపోయిన మున్సిపల్ దుకాణాల అద్దె బకాయిలు
- వసూలు కావల్సినవి రూ. 2కోట్లకు పైనే
- కేటాయింపులు ఒకరికి.. ఉండేది మరొకరు
- కిరాయిదారుల నుంచి టంచన్‌గా నెలవారీ వసూళ్లు
- సొంతానికి వాడుకుంటూ చెల్లించని వైనం
- నోటీసులు జారీ చేసినా స్పందన కరువు

మంచిర్యాల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల మున్సిపాలిటీకి చెందిన వివిధ దుకాణాల అద్దె వసూళ్లలో తీవ్ర జాప్యం జరుగుతోంది.

● మొత్తం 55 షాపులు..

మంచిర్యాల మున్సిపాలిటీకి సంబంధించి వివిధ ప్రాంతాల్లో ఉన్నటు వంటి మొత్తం 55 షాపులను అద్దెకు ఇచ్చేందుకు గతంలో టెండర్లు ఆ హ్వానించారు. కూరగాయల మార్కెట్ ఏరియాలో షాపింగ్ కాంప్లెక్స్‌ల తోపాటు మున్సిపల్ కార్యాలయం సమీపంలోని రెండంతస్తుల భవనం, వాటర్ ట్యాంక్ ఏరియాలోని షాపులను అద్దెకు ఇచ్చారు. మార్కెట్ ఏరియాలో 'ఏ' టైప్ గదులు ఆరు, 'బీ' టైప్ గదులు ఎనిమిది, 'సీ' టైప్ గదులు ఎనిమిది, ఒక మొదటి అంతస్తు, 'డీ' టైప్ గదులు మూ డు ఉన్నాయి. మున్సిపల్ కార్యాలయం సమీపంలో కింది అంతస్తులో 19 షాపులు, పై అంతస్తు తోపాటు వాటర్ ట్యాంక్ ఏరియాలోని 9 షాపు లను అద్దెకు ఇచ్చేందుకు టెండర్లు ఆహ్వానించారు.

షాపుల కిరాయలు నెలవారీగా చెల్లించాల్సి ఉండగా, టెండర్లలో వాటిని దక్కించుకున్న వ్యాపారులు ఏళ్ల తరబడి బకాయి పడడంతో రూ. 2 కోట్ల పై చిలుకు పేరుకుపోయాయి. అద్దె చెల్లించాలంటూ నోటీసులు జారీ చేస్తున్నా పట్టించుకోవడం లేదని అధికారులు చెబుతున్నప్పటికీ కఠిన వైఖరి అవలంబించకపోవడంతోనే పరిస్థితులు ఇలా తయారయ్యాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఆస్తిపన్ను వసూళ్లలో కనబరిచిన ఉత్సాహం షాపింగ్ కాంప్లెక్స్ అద్దెల విషయంలో చూపడం లేదనే ఆరోపణలు సైతం ఉన్నాయి.

● పది నెలల చొప్పున..

ఒక్కో షాపుపై సగటున 10 నెలల చొప్పున మొత్తం 2 కోట్ల 48 లక్షల 91వేల 768 రూపాయల బకాయి ఉన్నాయి. ఒక్క జూనియర్ కళాశాల భవనం పైనే ఏకంగా రూ. 61,23,369 బకాయిలు ఉండడం గమనార్హం. అలాగే టైప్ 'ఏ' గదులపై 23,10,862, టైప్ 'బీ' గదులపై 43,56,799 రూపాయల బకాయిలు ఉన్నాయి. టైప్ 'సీ' గదులపై 37,97,611, మార్కెట్ ఏరియాలోని మొదటి అంతస్తు 12,66,544 రూపాయల బకాయిలు పేరుకుపోయాయి. టైప్ 'డీ' గదులపై 6,98,140, మున్సిపల్ కార్యాలయం సమీపంలోని షాపులకు 38,19,092, వాటర్ ట్యాంక్ సమీపంలోని గదులకు 25,19,351 రూపాయల అద్దె బకాయిలు చెల్లించాల్సి ఉంది.

● నెలవారీ అద్దెలు ఇలా..

మార్కెట్ ఏరియాలోని టైప్ 'ఏ' విభాగంలోని షాపు నెంబర్లు ఏ1కు నెలవారీ అద్దె 21,823, ఏ2కు 23,938, ఏ3కి 21,935, ఏ4కు 26,071 ఏ5కు 26,071, ఏ8కు 6,400 రూపాయలు నిర్ణయించారు. అలాగే టైప్ 'బీ' విభాగంలోని బీ1కు 14,600, బీ2కు 27,200, బీ3కి 35,790, బీ4కు 52,145, బీ5కి 23,938, బీ6కు 11,614, బీ7కు 8,297, బీ8కు 7,066 రూపాయలుగా నిర్ణయించారు. టైప్ 'సీ' విభాగంలోని సీ2కు 4,639, సీ3కి 4,429, సీ4కు 24,786, సీ5కు 31,121, సీ6కు 16,450, సీ7కు 29,903, సీ8కు 30,751 రూపాయలుగా నిర్ణయించారు. టైప్ 'డీ' విభాగంలోని డీ1కు 9,002, డీ2కు 17,100, డీ 12కు 6,450, మున్సిపల్ కార్యాలయం సమీపంలోని షాప్ నంబర్ 3కు 14,822, 4కు 17,341, 6కు 12,357, 7కు 4,629, 8కి 14,553, 9కి 9,652, 10కి 7,765 రూపాయల చొప్పున నిర్ణయించారు. కాగా కార్యాలయ ఆవరణలోని పై అంతుస్తులో ఉన్న జూనియర్ కళాశాలకు 1,26,254 రూపాయలుగా నిర్ణయించారు.

● ఇతరులకు అద్దెకు ఇస్తూ..

టెండర్లలో వివిధ ప్రాంతాల్లోని గదులను దక్కించుకున్న వ్యాపారులు వాటిని ఇతరులకు అద్దెకు ఇచ్చి వేలల్లో సంపాదిస్తున్నారు. మున్సిపల్ టెండర్లలో దక్కించుకున్న అద్దెకు అదనంగా వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అద్దెకు ఉంటున్న వారి నుంచి బలవంతంగా నెలవారీ కిరాయిలు వసూళ్లు చేస్తున్న యజమానులు వాటిని సొంతంగా వాడుకుంటూ మున్సిపాలిటీకి మొండిచేయి చూపుతున్నారు. సగటున అన్ని షాపులకు కనీసం 10 నెలల అద్దె బకాయిలు ఉండడమే దీనికి నిదర్శనం. వ్యాపారుల వైఖరితో మున్సిపల్ ఆదాయానికి భారీ గండిపడుతోంది. అద్దె వసూళ్లపై పాలకవర్గం, అధికారులు శ్రద్ధ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

కొద్ది నెలలుగా బకాయిలు ఉన్నాయి..

- మారుతీప్రసాద్, మున్సిపల్ కమిషనర్

మున్సిపల్ గదులకు సంబంధించి గతకొద్ది నెలలుగా అద్దెలు వసూలు కావడం లేదు. ఇటీవల తీవ్రమైన ఒత్తిడి తీసుకురావడంతో కొంత స్పం దన వచ్చింది. పెద్ద మొత్తంలో బకాయిలు ఉన్నందున వాటి వసూళ్లకు ముగ్గురు సభ్యులతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తాం. బృం ద సభ్యులకు ఇతరత్రా పనులు అప్పగించకుండా కేవలం అద్దెలు వసూలు కోసమే వినియోగిస్తాం. స్పందనలేని పక్షంలో గదులను సీజ్ చేస్తాం.

ప్రజల రక్షణ పోలీసుల బాధ్యత

- రామగుండం సీపీ శ్రీనివాస్



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీపీ శ్రీనివాస్

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 8: ప్రజారక్షణ పోలీసుల బాధ్యత అని రామగుండం సీపీ ఎం శ్రీనివాస్ అన్నారు. కమిషనరేట్ కార్యాలయంలో గురువారం ఆపద సమయంలో పోలీస్ సహాయం కోసం ప్రజల్లో చైతన్యం కల్పించడానికి రూపొందించిన పోస్టర్లను సీపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోకార్, బ్లూకోల్ట్స్ సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారన్నారు. ఎవరైనా అనుకోని ఆపదలో చిక్కుకున్న సమయంలో డయల్ 100కు కాల్ చేస్తే వెంటనే అక్కడికి చేరుకుంటారని వివరించారు. మహిళలు, పిల్లల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. షీటీమ్ సంబంధిత ఫిర్యాదులు, సహాయం కోసం 8712656597, 6303923700లకు గానీ డయల్ 100కు గానీ కాల్ చేయాలని సూచించారు. గంజాయి, మత్తు పదార్థాలపై ఫిర్యాదుల కోసం 8712656597, 8712656607 నంబర్లకు సమాచారం అందించాలని చెప్పారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1930కు గానీ సంబంధిత వెబ్‌సైట్‌ను సంప్రదించా లని సీపీ సూచించారు. కార్యక్రమంలో డీసీపీ అడ్మిన్ సి.రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, మంచిర్యాల జిల్లా షీటీమ్ ఇన్‌చార్జి ఎస్సై వి హైమ, పెద్దపల్లి షీటీమ్ ఇన్‌చార్జి ఎస్సై మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి



దరఖాస్తులు స్వీకరిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్

హాజీపూర్, ఆగస్టు 8: ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. బీజేపీ రాష్ట్ర పిలుపుమేరకు రుణమాఫీ అమలు కాని రైతుల కోసం నిర్వహిస్తున్న రచ్చబండ కార్యక్రమాన్ని గురువారం మండలంలోని పడ్తన్‌పల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎటువంటి షరతులు లేకుండా రూ. 2 లక్షల లోపు పంట రుణం మాఫీ చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పలు ఆంక్షలు పెడుతూ 60 శాతం మందికి రుణమాఫీ అందించలేదన్నారు. రైతుల పక్షాన బీజేపీ పోరాటాలు చేస్తుందని చెప్పారు. రైతులందరు కలిసి రావాలన్నారు. అనంతరం రుణమాఫీ కానీ రైతుల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం స్వామిరెడ్డి, మాధవరపు వెంకటరమణరావు, తిరుపతి, రజనీష్‌జైన్, కృష్ణమూర్తి, అశ్విన్, సత్యం, మల్లేష్, ప్రశాంత్, ధర్మయ్య, శ్రీనివాస్, వెంకటిరెడ్డి, తిరుపతి, సురేష్, శ్రీనివాస్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

దండేపల్లి, ఆగస్టు 8: విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు, వెరబెల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. గురువారం దండేపల్లి మండలం కోర్విచెల్మ, పాత మామిడిపల్లి, దండేపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ కిట్లు జామెట్రి బాక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాజయ్య, మాజీ ఎంపీపీ గురువయ్య, నాయకులు రవి గౌడ్, సురేందర్, శ్రీనివాస్, వంశీ, సంతోష్, అశోక్, వెంకటేశ్వర్లు, అనిల్, సత్యం, రవీందర్, యుగేందర్, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

తపాలాశాఖ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

జైపూర్, ఆగస్టు 8 : తపాలాశాఖ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల పోస్టల్ సబ్ డివిజన్ ఎఎస్‌పీ రాథోడ్ రామారావు అన్నారు. మండలంలోని ఇందారం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో ఆయన మాట్లాడారు. పోస్టాఫీసులో ఉన్న వివిధ రకాల పొదుపు పథకాల గురించి ఇన్సూరెన్సు పాలసీ వల్ల జరిగే లాభాలతో పాటు బాలికలకు ప్రత్యేకంగా ఉన్న సుకన్య సమృద్ధి యోజన పథకంపై వివరించారు. ఐపీపీబీ సీనియర్ మేనేజర్ వెంకటస్వామి మాట్లాడుతూ తక్కువ ప్రీమియంతో వచ్చే ప్రమాద బీమాను ప్రజలందరు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం పలువురికి పోస్టాఫీసు ఖాతాలను తెరిచి పాస్‌బుక్కులు అందజేశారు. కార్యక్రమంలో జైపూర్ సబ్ పోస్టుమాస్టర్ యోగేందర్, శ్రావణ్, భరత్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యం కోసం శ్రమించాలి



మాట్లాడుతున్న డీసీపీ భాస్కర్

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 8: విద్యార్థులు లక్ష్యం కోసం నిరంతరం శ్రమించాలని మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ అన్నారు. పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్‌హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన అల్ఫోర్స్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆయన మాట్లాడారు. విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. భవిష్యత్‌లో ఉన్నతంగా స్థిరపడాలంటే క్రమశిక్షణ, పట్టుదల ఎంతో అవసరమన్నారు. అనంతరం విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యంతో ఉండాలని, అప్పుడే జీవితంలో స్థిరపడతారని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మత్తు పదార్థాల వినియోగం వల్ల కల్గే నష్టాలపై డీసీపీ రచించిన పాటను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐత శ్రీనివాస్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యత అలవర్చుకోవాలి

ఏసీసీ: విద్యార్థులు చదువుతోపాటు సామాజిక బాధ్యత అలవర్చుకోవాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ స్మార్ట్ స్కూ ల్‌లో గురువారం నిర్వహించిన విద్యార్థుల కెప్టెన్, వైస్ కెప్టెన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఎన్నికలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ కేజ్‌వీల్స్ కింద పడి ఒకరి మృతి

దండేపల్లి, ఆగస్టు 8: దండేపల్లి మండలంలోని వెల్గనూర్ శివారులో గురువారం ట్రాక్టర్ కేజ్‌వీల్స్ కింద పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్గనూర్ గ్రామానికి చెందిన మెంగని నాగయ్యకు చెందిన పొలంలో అదే గ్రామానికి చెందిన డ్రైవర్ ముత్యా మల్లేష్ ట్రాక్టర్ కేజ్‌వీల్స్‌తో చదును చేస్తున్నాడు. ఆ సమయంలో డ్రైవర్ పక్కన ట్రాక్టర్‌పై కూర్చుని ఉన్న గ్రామానికి చెందిన ఎర్రవేని లక్ష్మణ్(48) అనే వ్యక్తి అదుపుతప్పి కేజ్‌వీల్స్ కింద పడి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం మేరకు లక్షెట్టిపేట సీఐ నరేందర్, ఎస్సై ఉదయ్‌కిరణ్ అక్కడికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

కులం పేరుతో దూషించిన ఒకరిపై కేసు

భీమారం, ఆగస్టు 8: మండల కేంద్రంలోని సుంకరపల్లె కాలనీకి చెందిన సెగ్గం అరుణ్‌కుమార్, కోట్ల విష్ణు అనే వ్యక్తలను నాంపల్లి సంతోష్ బుధవారం సాయంత్రం కుల పేరుతో దూషించి దాడి చేసినందుకు బాధితుల ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రాములు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన అరుణ్ కుమార్, విష్ణు బుధవారం సాయంత్రం బైక్‌పై సుంకరఎల్లె నుంచి భీమారం బస్టాండ్‌కు వెళ్తున్నారు. మార్గమధ్యలో మద్యం దుకాణం సమీపంలో నాంపల్లి సంతోష్ అతని స్నేహితులు కారును రోడ్డుపై నిలిపి ఉంచారు. ఇలా రోడ్డుపై కారు ఉంచడం తప్పు అని పక్కకు తీయండని చెప్పారు. దీంతో మీరు మమ్మలి తప్పు అంటారా, తక్కువ కులానికి చెందిన వారు మమ్మల్ని ప్రశ్నించడం ఏంటని సంతోష్, అతని అనుచరులు అరుణ్ కుమార్, విష్ణులపై దాడి చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

కోటపల్లి, ఆగస్టు 8: మండలంలోని రాపన్‌పల్లి గ్రామ శివారులోని పేకాట స్థావరంపై గురు వారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, ఎస్‌ఐలు ఉపేందర్, లచ్చన్న సిబ్బందితో దాడి చేసి ఏడుగురిని అరెస్టు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుంచి పత్రిక ప్రకటనలో తెలిపారు. పట్టుబడిన వారి నుంచి రూ. 18,620 నగదుతో పాటు ఐదు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. విచారణ నిమిత్తం కోటపల్లి ఎస్‌ఐకి అప్పగించినట్లు తెలిపారు.

వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య



రోజా(ఫైల్)

భీమిని, ఆగస్టు 8: మండల కేంద్రంలో అదనపు వరకట్నం కోసం భర్తతో పాటూ అత్తింటి వేధింపులు భరించలేక ఓ వివాహిత బుధవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..భీమిని మండల కేంద్రానికి చెందిన ఆదె లస్మయ్య నాగుబాయి దంపతుల చిన్న కుమార్తె రోజా (22)ను కన్నెపల్లి మండలంలోని నాయకునిపేట గ్రామానికి చెందిన నికోడె రాజుకు డిసెం బరు 2022లో వివాహం జరిపించారు. ఆ సమయంలో మూడు లక్షల రూపాయలతో పాటూ ద్విచక్రవాహనం, మూడు తులాల బంగారం ఇచ్చి వివాహం చేయించారు. పెళ్లి అయిన మరుసటి నెల నుంచి అత్త నికోడె పద్మ, మామ పోచుమేర, ఆడపడుచు చెండె మౌనిక అదనపు కట్నం కోసం మానసికంగా, శారీరకంగా వేధిం పులకు గురిచేశారు. గతంలో పెద్దల సమక్షంలో అదనపు కట్నం కోసం పంచాయితీలు పెట్టారు. దీంతో 15 రోజులుగా తల్లిగారి ఇల్లు అయిన భీమినిలో ఉంటున్నది.. దీంతో మానసికంగా బాధపడుతు ఆమె బుధవారం రాత్రి ఇంట్లో వారు నిద్రిస్తున్న సమయంలో పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబీకులు 108 వాహనంలో బెల్లంపల్లికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందింది. వీరికి 8 నెలల బాబు ఉన్నాడు. మృతురాలి తండ్రి లస్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు.

పంటల పరిశీలన

జన్నారం, ఆగస్టు 8: పంటల నమోదు వెరిఫికేషన్‌లో భాగంగా గురువారం జిల్లా వ్యవసాయాధికారి కల్పన దేవునిగూడ, కామన్‌పల్లి గ్రామాల్లోని ఆయిల్ పాం, డ్రాగన్‌ఫ్రూట్, పత్తి, వరి పంటలను పరిశీలించారు. రైతులు పంటల విషయంలో ఏమైనా సందేహాలుంటే వ్యవసాయాధికారులను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. రైతు రుణమాఫీ జరిగిన రైతులు వెంటనే బ్యాంకుకు వెళ్లి రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. పంటల సాగులో అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఏఈవో సయ్యద్ అక్రముల్లా, రైతులు గోపాల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రమణారెడ్డి, చుక్కయ్య, శివ, రితిక్, బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం పెంపు అందరి బాధ్యత



నస్పూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు

నస్పూర్, ఆగస్టు 8: పరిసరాల పరిశుభ్రతతో పాటు పచ్చదనం పెంపు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. మున్సిపా లిటీ పరిధిలోని 12, 23 వార్డుల్లో ఇందిరమ్మ కాలనీలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓపెన్ జిమ్ ఆవరణలో ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, కలెక్టర్ కుమార్ దీపక్ మొక్కలను నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. వానాకాలం లో ప్రజలు రోగాల బారిన పడకుండా, రాకుండా జాగ్రత్తలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు జాగ్రత్తలను పాటించాలని ఎమ్మెల్యే సూచించారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి, డీఆర్‌డీఏ ప్రాజెక్టు అఫీసర్ కిషన్, మున్సిపాలిటీ చైర్మన్ వేణు, వైస్‌చైర్మన్ గెల్లు రజిత, కమిషనర్ చిట్యాల సతీష్, 12, 23 వార్డుల కౌన్సిలర్లు సంధ్యారాణి, అగల్‌డ్యూటీ రాజు, తహసీల్దార్ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ సమతతో పాటు అటవీశాఖ అధికారులు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు మెప్మా ఆర్పీలు, మున్సిపాలిటీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

● మొక్కలతోనే మానవ మనుగడ

జైపూర్: మొక్కల పెంపకం ద్వారానే మానవ మనుగడ అని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. మండలంలోని టేకుమట్ల, ఇందారం, రామారావుపేట గ్రామాల్లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామాల్లో మొక్కలు నాటారు. గ్రామాల్లోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులను సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని ప్రజలకు సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించా లని చెప్పారు. గ్రామాల్లోని ప్రజలు రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలను ఎమ్మెల్యేకు తెలుపగా పరిష్కరి స్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, ఫయాజ్, జక్కుల వెంకటేశం, రాకేష్‌గౌడ్, గోనె నర్సయ్య, ముదం రమేష్, ఎంపీడీవో సత్యనారాయణ పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకట స్వామి అన్నారు. గురువారం స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా అందుగులపేట గ్రామంలో మొక్కలు నాటారు. అనంతరం అందుగులపేటలోని పెద్దవాగును పరిశీలించారు. వాగుపై ఉన్న బ్రిడ్జి కూలిపోవడంతో తాత్కాలికంగా వాగులో ఏర్పాటు చేసిన తాత్కాలిక వంతెన నీటికి కొట్టుకుపోవడంతో ఎమ్మెల్యే పెద్దవా గును పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి అందు గులపేట, పులిమడుగు గ్రామాల్లోని వాగులపై వంతెనలు నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొత్కు సుదర్శన్, మండల ఇన్‌చార్జీ కడారి జీవన్‌కుమార్,బానోత్ నీలయ్య, బండి సదానందం యాదవ్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: పట్టణంలోని 22వ వార్డులో గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమల నివారణకు నిల్వ ఉన్న నీటిలో ఆయిల్‌బాల్స్ వేయించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. బాలికల ఉన్నత పాఠశాలలో డెంగీ, మలేరియా వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ సౌజన్యతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్ గడ్డం అశోక్, ఏఎన్‌ఎం రుబియా, టీపీవో చంద్రశేఖర్, మేనేజర్ చిట్టిబాబు, ఆర్‌ఐ ప్రవీణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వైకుంఠం పాల్గొన్నారు.



టేకుమట్లలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

రక్షణ చట్టాన్ని అమలు చేయాలి



లక్షెట్టిపేట కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

లక్షెట్టిపేటరూరల్, ఆగస్టు 8: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అధ్యక్షుడు జి కిరణ్, ఉపాధ్యక్షుడు గాండ్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ నెల 5న జనగామలో న్యాయవాది దంపతులపై పోలీసుల దౌర్జన్యానికి నిరసనగా గురువారం బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. న్యాయవాదులపై దౌర్జ న్యానికి పాల్పడిన సీఐ, ఎస్‌ఐలను సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేశారు. న్యాయవాదులపై తరుచుగా జరుగుతున్న దాడులను నియంత్రించాలంటే న్యాయవాదుల రక్షణ చట్టం అమలుతోనే సాధ్యమని చెప్పారు. ప్రభుత్వాలు ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్ర మంలో న్యాయవాదులు రాజేశ్వర్‌రావు, భూమారెడ్డి, అక్కల శ్రీధర్, సురేందర్, రవీందర్, అఫ్జల్, ప్రదీప్, పద్మ, రాజేశ్వర్, షఫీక్, గణేశ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: జనగామలో న్యాయవాది దంపతులపై పోలీసుల దాడిని ఖండిస్తూ గురువారం బెల్లంపల్లిలోని న్యాయవాదులు కోర్టు ఎదుట రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. న్యాయవాదులపై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఏసీసీ, ఆగస్టు 8: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని మంచిర్యాల జిల్లా ప్రధాన, సెషన్స్ జడ్జి బోయ శ్రీనివాసులు అన్నారు. బార్ అసోసియేషన్ హాలులో గురువారం న్యాయవాదులకు ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న క్రీడలను ప్రారంభించారు. న్యాయవాదులతో కలిసి క్యార మ్ ఆడారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్‌జడ్జి సంపత్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఉపనిషద్వానీ, రెండో అదనపు జూనియర్ సివిల్‌జడ్జి నిరోషా పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు నిర్వహించాలి

కోటపల్లి, ఆగస్టు 8: గ్రామాల్లో ప్రతి నిత్యం పారిశుధ్య పనులను నిర్వహిం చాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని కొల్లూరు, పారుపెల్లి, పిన్నారం గ్రామాల్లో గురువారం పర్యటించి పారిశుధ్య, క్లోరినేషన్ పనులను పరిశీలించారు. ఆయా గ్రామపంచాయతీల కార్యాల యాలు, రికార్డులు , కంపోస్టుషెడ్, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శానిటేషన్ పనులను పరిశీలించిన ఆయన గ్రామ పంచా యతీ సిబ్బంది, కార్యదర్శులు స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని, పారిశుధ్యపనులను ప్రతినిత్యం నిర్వహించాలని చెప్పారు. గ్రామాల్లో ఎలాంటి విష జ్వరాలు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టాలని, ఫాగింగ్ , ఆయిల్ బాల్స్ ద్వారా పనులను చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ఫీవర్ సర్వే పూర్తి చేసి తమకు నివేదికలు సమర్పించాలని వైద్య , పంచాయతీ సిబ్బం దిని ఆదేశించారు. కార్యక్రమంలో కార్యదర్శులు పాల్గొన్నారు.